
మా కస్టమర్ దేవుళ్ళకు క్రిస్మస్, నూతన సంవత్సర, సంక్రాంతి మరియు ఉగాది శుభాకాంక్షలతో...
జయశ్రీ సూపర్ మార్కెట్
వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి 2000/- కొనుగోలుపై స్ర్కాచ్ కార్డ్ పొందండి
50/- ల నుంచి 5,000/- వరకు తక్షణ నగదు బహుమతి అందుకోండి
16-11-2023 నుండి ఆఫర్ ప్రారంభం
వాట్సాప్ ఆర్డర్ కొరకు : 98491 99396, 95530 73739
మీరెంతగానో అభిమానించి, ఆదరించిన మీ... జయశ్రీ సూపర్ మార్కెట్ (నెహ్రూ బజార్, మార్కాపురం)
మీరెంతగానో అభిమానించి, ఆదరించిన మీ... జయశ్రీ సూపర్ మార్కెట్ (వాటర్ ట్యాంక్ ఎదురు వీధి, మార్కాపురం)
మీరెంతగానో అభిమానించి, ఆదరించిన మీ... జయశ్రీ సూపర్ మార్కెట్ (గ్రీన్ పార్క్ రెస్టారెంట్ ఎదురు, కంభం)
1500/- ఆపై కొనుగోలు పై ఉచిత హోమ్ డెలివరి

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
డిసెంబర్ : 01 శుక్రవారం సంపుటి : 27 సంచిక : 264

# సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రం ఆదర్శం

- జెడ్పీటీసీ ఏరువ చలమా రెడ్డి




అగ్ని న్యూస్, పెద్దారవీడు: సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపినందుకే రాష్ట్రానికి సీఎం జగన్ అవసరమని,అన్ని వర్గాల ప్రజలు అదే కోరుకుంటున్నారని ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య, జెడ్పీటీసీ ఏరువ చలమా రెడ్డి అన్నారు. మండలంలోని సానిక వరం గ్రామంలో గురువారం మళ్ళీ సీఎం జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు.వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏ నాయకుడు చేయని విధంగా రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అభివృద్ధితో ముందుకు నడిపిస్తున్నారన్నారు. ఎన్నికలు దగ్గరికి వస్తున్న తరుణంలో జగనన్నే 2లో

# యువకుని పై పాశవిక దాడి - ఇరువురి పై కేసు నమోదు

- డియస్పి వీర రాఘవరెడ్డి







అగ్ని న్యూస్, గిద్దలూరు: గిద్దలూరు పట్టణంలో దారుణం చోటు చేసుకుంది. ఒక యువకునిపై ఇద్దరు వ్యక్తులు పాశవికంగా దాడికి పాల్పడ్డారు. యువకుని కొడుతున్న దృశ్యాలను వారే వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టారు. 2లో

# సాగర్ నీరు !

## పచ్చగా వస్తున్నాయి సారూ...

- మునిసిపల్ సమావేశంలో కౌన్సిలర్ ల ఆవేదన






(అగ్ని న్యూస్, మార్కాపురం) : మార్కాపురం పట్టణంలోని పలు ప్రాంతాల్లో సాగర్ నీరు పచ్చగా వస్తున్నాయి అని పలువురు కౌన్సిలర్ లు కౌన్సిల్ సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. 33వ వార్డు కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్ మాట్లాడుతూ జవహర్ నగర్ కాలనీలోని పలు ప్రాంతాల్లో సాగర్ నీరు పచ్చగా ఉంటుంది అని తెలిపారు. 2లో

# వైసీపీ దుర్మార్గాలు ఆగాలంటే

## వచ్చే ఎన్నికల్లో టి డి పి ని గెలిపించండి



- మాజీ ఎమ్మెల్యే కందుల

## సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రం ఆదర్శం

మళ్ళీ ముఖ్యమంత్రి ఎందుకు కావాలన్న అంశంపైన వైసీపీ కార్యకర్తలు, నాయకులు ఈ నాలుగున్నరేళ్ల పాలనలో చేసిన అభివృద్ధిని చెప్పేందుకు ప్రజల దగ్గరికి వెళ్లేందుకు సిద్ధప డుతున్న కార్యక్రమమన్నారు. 2019 ఎన్నికల్లో వైసీపీ మ్యానిఫెస్టో లో చెప్పిన హామీలన్నిం టిలో ఏమేమి నెరవేర్చాం, ఏ ఇంటికిఏయే సంక్షేమ పథకాలు అందాయి అని ధైర్యంగా ప్రతి గడపకు వెలతున్నారన్నారు.ప్రభుత్వం నవరత్నాల పథకం కింద అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, వైఎస్సార్ ఆసరా, చేదోడు, వాహన మిత్ర, పింఛన్లు, నాడు నేడు, గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా ప్రతి ఇంటికి లబ్ది చేకూర్చడం జరిగిందని తెలిపా రు. అర్హులైన ప్రతి ఇంటికీ సంక్షేమ లబ్దిని చేకూర్చినందునే వైనాట్ 175 అంటున్నామ న్నారు. అయితే టిడిపి వాళ్ళు భవిష్యత్ కు గ్యారంటీ అనే కార్యక్రమం చేపడుతున్నాం అ న్నారు.2014 ఎన్నికలప్పుడు ఒక మేని ఫెస్టోని ఇచ్చి విజయం సాధించిన తర్వాత ఆ మ్యానిఫెస్టోలో ఎన్ని హామీలు నెరవేర్చారో తెలపాలన్నారు. ఫలానా వాళ్లకు ఫలానా మే లు చేశామని ప్రతి గడపకు కరపత్రాలను ఇచ్చే దమ్ము, ధైర్యం టిడిపికి ఉందా అని ఆయ న ప్రశ్నించారు. చంద్ర బాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చక పోగా తాము అధికారంలోకి వస్తే అవి చేస్తాం, ఇవి చేస్తాం అని టిడిపి వాళ్ళు చెబుతుంటే ప్రజ లు ఎవ్వరూ నమ్మడం లేదన్నారు. జగన్ పాలనలోనూ, టిడిపి హయాంలో జరిగిన అభివృ ద్ధి, సంక్షేమంపై చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. వైసిపి ప్రభు త్వంలో భాగస్వామ్యం అ యినందుకు ఒక ప్రజాప్రతినిధిగా గర్వ పడుతున్నాం అన్నారు. ప్రజలు ఆశీర్వదించి మళ్ళీ జగన్ ను సీఎం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సచివాలయం కన్వీనర్ ఏరువ వెంకటేశ్వర్లు రెడ్డి,సర్పంచ్ లు మూల రమణ రెడ్డి, పొందుగుల వెంకట రెడ్డి,నియో జక వర్గ సోషల్ మీడియా కన్వీనర్ ఒద్దుల లక్ష్మి రెడ్డి, వైస్ ఎంపీపీ పోటు కుమారి గంగ య్య,మండల సోషల్ మీడియా కన్వీనర్ శౌంఠినాగార్జున రెడ్డి,వైసీపీ నాయకులు వల్లెల ఈశ్వర్ రెడ్డి,మెట్టు భాస్కర్ రెడ్డి, పాల్గొన్నారు.

## సాగర్ నీరు! పచ్చగా వస్తున్నాయి సారూ...

ప్రజలు సాగర్ నీరు పట్టుకోవాలంటే భయపడి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.10వ వార్డు కౌన్సిలర్ దొడ్డ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా సాగర్ పైప్ లైన్లు వేయాలని కోరినా, ఇప్పటివరకు ఎటువంటి స్పందన లేకపోవడం విడ్డూరంగా ఉం దన్నారు. కౌన్సిలర్ బుశ్శెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ గాంధీ బజార్ లో ఉన్న మునిసిప ల్ స్కూల్ శిధిలావస్థలో ఉంది అని, దానికి మరమ్మతులు చేస్తే ప్రయోజనం ఉంటుంది అ ని అన్నారు. మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావే శంలో పలువురు కౌన్సిలర్ లు పాల్గొని సమస్యలు ప్రస్తావించారు.సమావేశంలో వైస్ చైర్మ న్లు ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాస్, కమీషనర్ గిరి కుమార్,డీఈ సుభాని, మేనేజర్ శ్రీని వాసన్, శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, తదితరులు పాల్గొన్నారు.

### యువకుని పై పాశవిక దాడి - ఇరువురి పై కేసు నమోదు

విషయం తెలుసుకున్న డి.ఎస్.పి వీర రాఘవరెడ్డి,కేసు నమోదు చేసి దాడికి పాల్పడ్డ ఇరు వురు వ్యక్తుల ను అదుపులోకితీసుకున్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన గిద్దలూ రులో మీడియా సమావేశం నిర్వహించారు. డిఎస్పీ మాట్లాడుతు గిద్దలూరు పట్టణంలో బుధవారం శ్యామ్ సుందర్‌రాజ్ అనే ఫోటో గ్రాఫర్ పై జరిగిన దాడిని సీరియస్ గా తీసు కున్నామని చెప్పారు.సోషల్ మీడియా లో వైరల్ అయిన ఈ ఘటన తో శ్యామ్ ను సెక్యూ ర్ చేసి, కంప్లైంట్ తీసుకొన్నట్లు వివరించారు.స్నేహితుల మధ్య ఉన్న ఆర్థిక పరమైన విష యం లో తలెత్తిన వివాదం అని,వివాదానికి సంబందించి అరవింద్ అనే వ్యక్తి పై ఎస్సీ ఎ స్టీ కేసు నమోదు చేశామని తెలిపారు.దాడికి పాల్పడ్డ జైపాల్, తేజ అనే యువకులపై కేసు నమోదు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకొంటామని డీ.యస్పీ వీర రాఘవరెడ్డి విలేకరుల సమావేశం లో తెలిపారు.

అగ్ని ఇప్పుడు మీ చేతిలో :



## అనారోగ్యంతో ఆర్మీ ఉద్యోగి మృతి

అగ్ని న్యూస్,గిద్దలూరు: గిద్దలూరు మండలం కృష్ణంశెట్టిపల్లె గ్రామానికి చెందిన షేక్ అ బ్దుల్ ఖాదర్ (32) ఆర్మీలో హవల్దార్ గా పనిచేస్తున్నారు. అరుణాచల్ రాష్ట్రం గౌహుటీ లోని మంచు ప్రాంతంలో విధులు నిర్వహిస్తూ బుధవారం అనారోగ్యంతో మృతిచెం దారు. ఖాదర్ హవాల్దార్ ఆర్మీలో విధులు చేపడుతుండగా బుధవారం ఉదయం శ్వాస తీసుకోవడం ఇబ్బంది కరంగా ఉండటంతో వైద్యశాలకు తీసుకు వస్తుండగా మృతి చెం దినట్లు ఆర్మీ అధికారులు సమాచారం అందించారు. ఖాదర్ కు భార్య, ఇరువురు కువ రాైలు ఉన్నారు. అబ్దుల్ ఖాదర్ మృతితో వారి కుటుంబసభ్యులు శోక సముద్రంలో మ నిగిపోయారు. గురవారం సాయంత్రానికి కృష్ణంశెట్టిపల్లె గ్రామానికి అబ్దుల్ ఖాదర్ మృతదేహాన్ని, ఆర్మీ అధికారులు తీసుకవచ్చే అవకాశం ఉంది.

## కొత్తపల్లిలో 295 మందికి ఉచిత మెగా వైద్య శిబిరం




అగ్ని న్యూస్,గిద్దలూరు: డాక్టర్ బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో కుమ్మరమకట్ట సెంటర్ న ందు డాక్టర్ బ్రహ్మానంద రెడ్డి హాస్పటల్ వారు గిద్దలూరు మండలంలోని కొత్తపల్లి గ్రా మంలో గురువారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ఉచితంగా మందులు, ఆపరేషన్లు నిర్వహించారు. డాక్టర్ బ్రహ్మారెడ్డి ముఖ్య ఉద్దేశం 2024 లో జరగబోవు సాధారణ ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుటకు సిద్ధ ముగా ఉన్నానని తెలియజేస్తూ, ఎల్లవేళలా మీ వెంటే ఉంటానని మీ సహాయ సహకా రాలు నాకు అందించాలని కోరారు. మెగా వైద్య శిబిరానికి వచ్చిన పేషెంట్లకు ప్రతి ఒ క్కరికి అన్ని పరీక్షలు బరువు మరియు బిపి, షుగర్, కంటికలకలు, కంటికి సంబంధిం చిన పరీక్షలు అందరికీ కామన్ గా పరీక్షించి తగిన మందులు అందజేసి తగు సూచన లు సలహాలు తెలియజేశారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో ఓపి 295 మంది, ఐ ఆపరేషన్ 36 మంది, ఈ ఎన్ టి సర్జరీస్ 5మంది, జనరల్ సర్జరీస్ ముగ్గురికి ఆర్థో ఆపరేషన్ 05,మందికి) గైనిక్ సర్జరీ 7, మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు కూడా ఉచితంగా అందజేశామని అక్కడ మెగా క్యాంపు నిర్వహించిన వైద్యులు తెలిపా రు. దీర్ఘకాలిక జబ్బుతో బాధపడే వారికి ఆపరేషన్ అవసరము ఉన్నవారికి ఆపరేషన్ కూడా ఉచితంగా చేస్తామని డాక్టర్ బ్రహ్మానందరెడ్డి తెలిపారు.ఆపరేషన్ సమయంలో వాహనాన్ని కూడా తన సొంత ఖర్చుతో ఏర్పాటు చేస్తా అని అన్నారు. ఈ కార్యక్రమం లో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




## డాక్టర్ యం.పీ. హెచ్ యాదవ్ కు జాతీయ ఉత్తమ సేవా అవార్డ్

అగ్ని న్యూస్, గిద్దలూరు: పట్టణానికి చెందిన యశ్వంత్ ఎడ్యుకేషనల్ సొసైటీ గౌరవాధ్యక్షులు డాక్టర్ మొర్రి పిచ్చయ్య జాతీయ ఉత్తమ సేవా పురస్కారం- 2023 అందుకున్నారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేటకు చెందిన అంతర్జాతీయ గుర్తింపు ఉన్న జయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్తిక మాస సందర్భంగా బుధవారం జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో అధ్యక్షులు పి. బాలాజీ ఈ అవార్డ్ ప్రధానం చేశారు. మొర్రి పిచ్చయ్య గత 20 సంవత్సరాల నుంచి విద్యాభివృద్ధి తో పాటు పలు సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేస్తున్నందున వీరి సేవలను గురించి గురువారం అవార్డ్ ప్రధానం చేశామని సంస్థ అధ్యక్షులు బాలాజీ తెలియజేశారు. అవార్డు గ్రహీత పిచ్చయ్య ను పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.

## నేడు పుచ్చకాయల పల్లెలో భవిష్యత్తు గ్యారెంటీ



అగ్ని న్యూస్, పెద్దారవీడు: మండలము లోని పుచ్చకాయలపల్లె గ్రామ పంచాయతీలో శుక్రవారం సాయంత్రం 4.30 గంటలకు బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి గూడూరి ఎర్రిక్షనన్ బాబు పాల్గొంటారని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మెట్టు వెంకట రెడ్డి తెలిపారు. మండలంలోని నియోజకవర్గంలోని రాష్ట్ర, జిల్లా, అనుబంధ, మండల, క్లస్టర్, యూనిట్, బూత్, గ్రామ కమిటీ నాయకులు, కార్యకర్తలు అందరూ తప్పక పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.



## ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం సద్వినియోగం చేసుకోవాలి

అగ్ని న్యూస్, మార్కాపురం: ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద అర్హులైనటువంటి వారందరికీ కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్నటువంటి ఉచిత గ్యాస్ కనెక్షన్లను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని గ్యాస్ పంపిణీదారులు పి ఎల్ పి యాదవ్ తెలిపారు. సుంకేసుల, గుండంచర్ల, కలనూతల రాయవరం, చింతగుంట్ల తదితర ప్రాంత లబ్ధిదారులకు పదిమందికి ఆయన చేతుల మీదుగా నిండు గ్యాస్ సిలిండర్, స్టవ్ రెగ్యులేటరు పైపు తో సహా అందజేశారు. ఇంకా ఎవరైనా నూతనంగా ఈ ఉచిత గ్యాస్ కనెక్షన్ పొందాలనుకునేవారు నూతనంగా వచ్చినటువంటి తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండి ఆ కార్డు దారుల్లో ఎవరికి కూడా గతంలో ఏ గ్యాస్ కనెక్షన్ కూడా ఉండి ఉండకూడదనీ అలా లేనివారికి మాత్రమే కుటుంబ సభ్యులందరి ఆధార్ కార్డులు రెండు ఫోటోలు బ్యాంకు పాస్ పుస్తకము రిజర్వేషన్ వర్గాల వారైతే కుల ధ్రువీకరణ పత్రము అందరికీ ఆదాయ ధ్రువీకరణ పత్రము తీసుకొని అప్లికేషన్ ఫారంలో పూర్తి చేసుకుని ఎల్ఐసి ఆఫీస్ దగ్గర ఉన్న పీఎల్పీ ఇండియన్ గ్యాస్ కార్యాలయంలో అందించాలని పి ఎల్ పి యాదవ్ కోరారు. ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద గతంలో గ్యాస్ కనెక్షన్ పొందినటువంటి ప్రతి ఒక్క వినియోగదారుడు మా గ్యాస్ ఆఫీస్ కి వచ్చి వేలిముద్ర వేసి వెళ్లిన పక్షంలో మాత్రమే వారికి ఇక ముందు ఉజ్వల పథకం కింద గ్యాస్ ఇవ్వడం జరుగుతుందని ప్రతి ఒక్క వినియోగదారుడు కార్యాలయంలో వేలిముద్ర వేసి తమ యొక్క ధ్రువీకరణను ఇవ్వవలసిందిగా ఆయన తెలిపారు. తమ కార్యాలయానికి వచ్చి వేలిముద్ర వేయని వినియోగదారులకు గ్యాస్ పంపిణీ చేయడానికి కుదరదన్న విషయాన్ని ప్రతి ఒక్క వినియోగదారుడు తెలుసుకోవాలని తప్పనిసరిగా డిసెంబర్ 15వ తేదీ లోపుగా ఇప్పటికే గ్యాస్ కనెక్షన్ పొందినటువంటి వారు వెంటనే వచ్చివేలిముద్ర వేయవలసిందిగా తెలియజేశారు.



## అల్లినగరంలో .. ఏపి కి జగనే ఎందుకు కావాలి

అగ్ని న్యూస్, కొమరోలు:మండలంలోని అల్లినగరం గ్రామంలో గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఆదేశాల మేరకు కొమరోలు జడ్పీటిసి సారె వెంకటనాయుడు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లినగరం పంచాయతీలో జరిగిన అభివృద్ధిని పంచాయతీలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలను సూచిస్తూ పట్టికను ఆవిష్కరించారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. తరువాత ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంచి 2024 ఎన్నికలలో మరో మారు సీఎం జగన్ కే ఓటు వేసి గెలిపించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి జాజం.వెంకట రమణ సర్పంచ్ బంగారు.రత్నాలు, వైస్ సర్పంచ్ పోతుం[illegible]టి.మాబు,స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బంగారు.విశ్వరూపం,వై ఎస్ ఆర్ సీపీ,మండల కన్వీనర్ బోయిళ్ళ. జనార్ధన్ రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ వి.మోహన్ రెడ్డి కొమరోలు ఎంపిటిసి తిరుపతి రాజు, ఈఓఆర్డీ మహమ్మద్ షఫీ,స్థానిక వైస్సార్ సీపీ నాయకులు,గోల్కొండ బ్రదర్స్, చెరుకూరి కృష్ణయ్య, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ఎన్నికల్లో అనుసరించవలసిన వ్యూహాలపై సమావేశం



అగ్ని న్యూస్, పొదిలి: ఎన్నికల్లో అనుసరించవలసిన వ్యూహాలపై గురువారం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పొదిలి మండలంలోని  ఈగలపాడు, పాములపాడు, జువ్వలేరు గ్రామపంచాయతీలో  తెలుగుదేశం పార్టీ బూత్‌కమిటీ సభ్యులు,గ్రామ కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులతో బేటి అయ్యారు.  ఈ సందర్భంగా భవిష్యత్తు గ్యారెంటీ బాట్ రిజిస్ట్రేషన్ మరియు రాబోయే ఎన్నికల్లో అనుసరించవలసిన వ్యూహం గురించి నాయకులు కార్యకర్తలతో చర్చించారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మీగడ ఓబుల్ రెడ్డి,ఖుర్దుస్,పెదబాబు,తర్లుపాడు మండల పార్టీఅధ్యక్షుడు ఉడుముల చిన్నపరెడ్డి,ఆయా గ్రామాల తెలుగుదేశం నాయకులు, బూత్ కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జగనే ఎందుకు కావాలంటే



అగ్ని న్యూస్, మార్కాపురం: మన రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి అనే వినుత్న కార్యక్రమం పట్టణంలోని 11,12 వార్డుల్లో గురువారం  నిర్వహించారు. మున్సిపల్‌చైర్మన్ బాలమురళీ కృష్ణ ఈ కార్యక్రమంలో పాల్గొనిప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ పథకాలు యధావిధిగా కొనసాగాలంటే మరోసారి జగన్మోహన్ రెడ్డి ని సిఎం చేసుకోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అంజమ్మ శ్రీనివాస్,కమిషనర్ గిరి కుమార్ ,కౌన్సిలర్లు,వార్డ్ అధ్యక్షులు,ముఖ్య నాయకులు,ఇంఛార్జి లు,వార్డ్ నాయకులు, ఎయంసీ డైరెక్టర్,మైనార్టీ నాయకులు,11వ వార్డ్ కౌన్సిలర్ దేవ కరుణమ్మ ,12వార్డ్ కౌన్సిలర్ ఫాతిమా పాల్గొన్నారు.

పంతులు
మెస్
యన్.యస్.నగర్, మార్కాపురం
టి.శివకేశవ
9885934854, 6281798511



## ఆర్.టి.ఐ జిల్లా వైస్ చైర్మన్ గా తూమాటి

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం:  నియోజకవర్గం ప్రజా సంకల్ప వేదిక వ్యవస్థాపకులు హైకోర్టు న్యాయవాది మదిరే రంగసాయి రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సంకల్ప వేదిక ఆర్టిఐ విభాగంలో ప్రకాశం జిల్లా వైస్ చెర్మన్ గా తూమాటి చిన్న బ్రహ్మనాయుడు ను నియమించినట్లు ప్రజా సంకల్ప వేదిక ఆర్టిఐ రాష్ట్ర అధ్యక్షులు పత్రికా సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రజా సంకల్ప వేదిక ఆర్టిఐ విభాగంలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి కమిటీలను నియమించటం జరుగుతుందని తెలిపారు. అలాగే రాబోయే రోజుల్లో సమాచార హక్కు చట్టం 2005 గురించి గ్రామస్థాయి నుండి ప్రజలకు అవగాహన కార్యక్రమం ద్వారా అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి గ్రామస్థాయి నుండి ప్రజలను,విద్యార్థులను చైతన్యవంతులను చేస్తామని ప్రకటించారు. ముఖ్యంగా చదువుకునే వయసు నుండే యువత ప్రశ్నించే ధోరణి అలవర్చుకోవాలని సమాచార హక్కు చట్టం 2005 గురించి తెలుసుకొని తెలియని వాళ్ళకి తెలియచెప్పే విధంగా ముందుకు రావాలని కోరారు. అలాగే ప్రభుత్వ కార్యాలయంలో పనిచేసే అధికారులు ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలన్నారు. ప్రజా ప్రయోజనాలను దృష్ట్యా తప్పనిసరిగా ప్రభుత్వ కార్యాలయంలో ప్రజలకు కనిపించే విధంగా సమాచార హక్కు చట్టం 2005 చార్టులను ఏర్పాటు చేయాలని ఆ చార్టులలో సమాచార హక్కు చట్టం 2005 నకు సంబంధించిన సంబంధిత అధికారుల పేర్లు మరియు ఫోన్ నెంబర్లు ఉండే విధంగా చూడాలన్నారు.ఈ సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సమాచారం కోరిన వెంటనే తప్పనిసరిగా ప్రజలకు కావాల్సిన సమాచారం ఇచ్చే విధంగా పై అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అర్.టి.ఐ యర్రగొండపాలెం ఇంచార్జ్ రత్నపాల్, కో ఇంచార్జ్ రాజు, యర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## శివయ్యకు అన్నాభిషేకం



అగ్ని న్యూస్, మార్కాపురం:  మార్కాపురం పట్టణంలో వెలసిన శ్రీ జగదాంబ సమేత మార్కండేయ స్వామి వారి దేవస్థానంలో గురువారం కార్తీక మాసం ఆరుద్ర నక్షత్ర సందర్భంగా స్వామి వారికి అన్నాభిషేకం నిర్వహించారు. అభిషేక అనంతరం  ప్రత్యేక అలంకరణలో మార్కండేశ్వర స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వాలిచర్ల కేశవరావు, ధర్మకర్తలు, ఈఓ ఈదుల చెన్నకేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కమలా పవన్ పుట్టినరోజు వేడుకలు




అగ్ని న్యూస్, మార్కాపురం:
వెనుకబడిన పశ్చిమ ప్రాంతంలో విద్యారంగ అభివృద్ధి కోసం మంచి నాణ్యమైన విద్యను అందిస్తున్న కమలా విద్యా సంస్థల అధినేత పెనుగొండ పవన్ పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మన ప్రాంత వాసులకు విద్య అందించాలని, విద్య కోసం సుదూర ప్రాంతాలకు పోకుండా ఇక్కడే మన ప్రాంతం లో స్కూలు విద్యను ,కళాశాల విద్యను ,ఉపాధ్యాయ శిక్షణ కళాశాలను ,డివిజన్ లో మొట్ట మొదటి సి బి ఎస్ ఈ స్కూలు ను స్థాపించి ఎంతో మంది విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కోసం అహర్నిశలు తోడ్పాటును అందిస్తున్న యువ విద్యావేత్త ,నిగర్వి ,నిరాడంబరుడు, నిరుద్యోగ యువతకు,కుటుంబాలకు అండగా నిలిచిన కమలా విద్యా సంస్థల అధినేత పెనుగొండ పవన్ కుమార్ అని పలువురు ప్రశంసించారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# అట్టహాసంగా ఎమ్మెల్యే కుమార్తె పుష్పాలంకరణ వేడుకలు









అగ్ని న్యూస్, మార్కాపురం:
మార్కాపురం శాసనసభ్యులు
కుందురు నాగార్జున రెడ్డి
కుమార్తె పుష్పాలంకరణ వేడుకలు గురువారం
సౌజన్య ఫంక్షన్ హాలు లో అట్టహాసంగా నిర్వ
హించారు. ఈ సందర్భంగా పలువురు
నాయకులు,అధికారులు, అభిమానులు కార్య
క్రమం లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.
రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్
ఆదిమూలపు సురేష్, జెడ్పీ చైర్మన్ బూచేపల్లి
వెంకాయమ్మ, ఎమ్మెల్యే టీజె సుధాకర్ బాబు,
మాజీ ఎఎ ల్యే బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి,
ఉడుముల శ్రీనివాసరెడ్డి
తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీ దుర్మార్గాలు ఆగాలంటే వచ్చే ఎన్నికల్లో టి డి పి ని గెలిపించండి

అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురంలో వైసీపీ దుర్మార్గాలు ఆగాలంటే వచ్చే ఎన్నికల్లో టిడిపి ని గెలిపించాలని మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని 12వ వార్డులో బాబు ష్యూరిటీ–భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి భవిష్యత్తులో తెలుగుదేశం ప్రభుత్వంలో అందించబోయే మహాశక్తి పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా కందుల మాట్లాడుతూ వార్డులో మహిళలు, అన్ని వర్గాల వారు చంద్రబాబు నాయుడు ని 73 ఏళ్ల వయసులో దొంగ కేసులు బనాయించి అక్రమంగా అరెస్టు చేయటం దుర్మార్గమని చెబుతున్నారని , తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన వెంటనే మార్కాపురం ప్రత్యేక జిల్లా ప్రకటిస్తామని, వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే తమ ప్రథమ లక్ష్యమని వివరించారు. మార్కాపురంలో ఏ ఒక్కరూ వచ్చే ఎన్నికల్లో వైసిపికి ఓటు వేసినా ఇక్కడి వైసిపి నాయకుల దుర్మార్గాలను, అరాచకాలను ప్రోత్సహించినట్టే అని,వచ్చే ఎన్నికల్లో ఈ దుర్మార్గులను ఇంటికి పంపించాలంటే తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం నాయకులు, 12వ వార్డు తెలుగుదేశం నాయకులు బుల్లెట్ నాగుర్, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున,పట్టణ ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రీనివాసులు,33 వ వార్డు కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్, దూదేకుల మస్తానయ్య, మట్టం వెంకటేశ్వర్లు, పటాన్ హుస్సేన్, కాశీం, పిన్నిక శివ , అంజన్ సింగ్ , రామాంజనేయులు,కార్యకర్తలు పాల్గొన్నారు.




ఎప్పుడు నిత్య నూతనంగా
ప్రతి క్షణం ప్రగతిశీలంగా
ఇది ....
'అన్న' వారి విద్యాలయం .....
ఆధునిక దేవాలయం
THE EDGE IN KNOWLEDGE
KITS
A.V.RAMBABU
Chairman , M.L.A. Giddalur
A.KRISHNA CHAITANYA
Sec & Correspondent
KRISHNA CHAITANYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
Affiliated to JNTUK, KAKINADA | Approved by AICTE, NEW DELHI
B.TECH
CSE - 180
ECE - 90
AI&ML Artificial Intelligence & Machine Learning - 60
CSE-AI Artificial Intelligence - 60
Civil - 30
M.TECH
VLSI & EMBEDDED SYSTEMS - 18
MBA - 60
100% PLACEMENTS
EAPCET/ECET CODE KCIT
MBA/ICET CODE KCIM
Only Institution with NAAC ACCREDITATION in Western Prakasam
మార్కాపురం, ప్రకాశంజిల్లా - 523 316
Contact : 9153409999, 9153019999
KITS
KRISHNA CHAITANYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
KITS


08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
శశాంక్ ENT హాస్పిటల్
BALAJI INN
A.C DINING HALL